క్లుప్తంగా

ఎస్పీని కలిసిన దద్దాల



ఎస్పీ పరమేశ్వరరెడ్డితో దద్దాల నారాయణ యాదవ్, పార్టీ శ్రేణులు

కనిగిరి రూరల్: ఎస్పీ పరమేశ్వరరెడ్డిని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ శనివారం ఒంగోలు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. దద్దాల నారాయణ ఎస్పీకి పుష్పగుచ్ఛం అందచేసి సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీల సంఘం అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, కనిగిరి, సీఎస్‌పురం జెడ్పీటీసీలు మడతల కస్తూరిరెడ్డి, మేకల శ్రీనివాసుల యాదవ్, పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, అంబటి కొండారెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, గొబ్బిళ్ల శ్రీను, నాగార్జునరెడ్డి, డేవిడ్, కటికల వెంకట రత్నం, నాగేంద్రారెడ్డి, మూలే గోపాల్‌రెడ్డి తదితరులున్నారు.

మాలకొండ ఆదాయం రూ.6,47,178

వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆదాయం రూ.6,47,178 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కేబీ శ్రీనివాసరావు తెలిపారు. ఆదాయంలో భాగంగా కుంకుమార్చన రూ.21,280, తలనీలాలు రూ.25,425, ప్రత్యేక దర్శనం రూ.1,48,300, లడ్డుప్రసాదాలు రూ.1,85,015, అన్నదానం రూ.2,09,668, రూమ్‌అద్దెలు రూ.32,170 వచ్చినట్లు పేర్కొన్నారు.

ఐదుగురు వలంటీర్లకు సేవారత్న

హనుమంతునిపాడు: మండలంలో ఐదుగురు వలంటీర్లకు సేవారత్న పురస్కారం, 134 మందికి సేవామిత్ర పురస్కారాలు వచ్చినట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ కేవీ క్రిష్టారావు తెలిపారు. సేవారత్న పురస్కారం రూ.30 వేలు వంతున, సేవామిత్ర పురస్కారాలు రూ.15 వంతున వలంటీర్ల బ్యాంకు ఖాతాలో జమవుతాయన్నారు. సేవారత్న వచ్చిన వారు వేల్పుల రోశయ్య(నందనవనం సచివాలయం), రామగిరి లక్ష్మీ (హాజీపురం సచివాలయం) బి .ఏడుకొండలు (కొండారెడ్డిపల్లి సచివాలయం), పి.వెంకటేశ్వర్లు (తిమ్మారెడ్డిపల్లి సచివాలయం), పి. బాలనారాయణ (వాలిచర్ల) సచివాలయం పరిధిలో వచ్చాయన్నారు. మిగిలిన 134 మందికి సేవా మిత్ర పురస్కారాలు వచ్చినట్లు వివరించారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి



ఉలవపాడులో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

ఉలవపాడు: అర్హులంతా ఓటు హక్కు వినియోగించుకోవాలని సీడీపీఓ విజయకుమారి అన్నారు. ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమంలో శనివారం ఆమె పాల్గొని మాట్లాడారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటును పొందాలన్నారు. సీడీపీఓ కార్యాలయం నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కుపై నినాదాలు చేశారు. సూపర్‌వైజర్ అంజమ్మ, విజయలక్ష్మి, నాగలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పొగాకు బ్యారన్ దగ్ధం



మంటలు అర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

జరుగుమల్లి: మండల పరిధిలోని చతుకుపాడు గ్రామంలో పొగాకు ఆరుదల బ్యారన్ శనివారం ఉదయం గంటల సమయంలో ప్రమాదవశాత్తు దగ్ధమైంది. గ్రామానికి చెందిన పోకూరి రవీంద్రబాబుకు చెందిన పొగాకు బ్యారన్ ఆరుదలలో ఉండగా ప్రమాద వశాత్తు పొగాకు కర్రలు జారి పడటంతో బ్యారన్ లోని పుగాకు పూర్తిగా కాలిపోయింది. కొండపి అగ్నిమాపక సిబ్బందివచ్చి మంటలను ఆర్పి వేశారు. రూ.5 లక్షలు ఆస్తి నష్టం జరిగినట్లు తెలిసింది.

మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లతో ఎస్సై ప్రేమ్‌కుమార్

సీఎస్‌పురం(పామూరు): అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 12 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ప్రేమ్‌కుమార్ తెలిపారు. సీఎస్‌పురం నుంచి కోవిలంపాడు వైపుకు మద్యం తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు నిఘా ఉంచి మద్యం తరలిస్తున్న వ్యక్తిని శీలంవారిపల్లె జంక్షన్‌వద్ద అరెస్ట్ చేసినట్లు ఎస్సై తెలిపారు. ఎక్కడైనా మద్యం అక్రమంగా తరలిస్తున్నా, విక్రయిస్తున్నా, అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై ప్రేమ్‌కుమార్ కోరారు.

కొండపి నియోజకవర్గ రోడ్లకు మహర్దశ

- 27 రోడ్ల మరమ్మతులకు రూ. 2.38 కోట్లు మంజూరు
- అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి
- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్



మంత్రి ఆదిమూలపు సురేష్

టంగుటూరు: కొండపి నియోజకవర్గంలోని పలు తారు రోడ్ల మరమ్మతుల కోసం నిధులు మంజూరయ్యాయని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ నియోజకవర్గం లోని మొత్తం 27 రోడ్ల మరమ్మతుల కోసం రూ. 2 కోట్ల 38 లక్షలు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. త్వరగతిన పనులు చేపట్టి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని, రోడ్ల మరమ్మతులు పూర్తి అయితే ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు.

మంజూరైన రోడ్ల వివరాలు ఇలా ..

పొన్నలూరు మండలం కందుకూరు రోడ్డు - కె. అగ్రహారం రూ. 15 లక్షలు, జరుగుమల్లి మండలం కందుకూరు - వయా కె. అగ్రహారం, మాలపాడు రూ. 2 లక్షలు, పొన్నలూరు - ఉప్పలదిన్నె రూ. 5 లక్షలు, సింగరాయకొండ - పాకల రూ. 10 లక్షలు, పాకల - ఊళ్లపాలెం రూ. 8 లక్షలు, టంగుటూరు - మడనూరు రోడ్డు రూ. 5 లక్షలు, ఎస్సీపాలెం - వేంపాడు రూ. 3 లక్షలు, జువ్వగుంట - కె. ఉప్పలపాడు రూ. 25 లక్షలు, టీపీ రోడ్డు - విజయలక్ష్మి పేట రూ. 10 లక్షలు, రాజుపాలెం - గంతపాలెం రూ. 2 లక్షలు, ఓవీ రోడ్డు - కామేపల్లి రూ. 10 లక్షలు, పెళ్లూరు - వాశేపల్లిపాడు రూ. 25 లక్షలు, బింగినపల్లి - పెద్దపల్లిపాలెం రూ. 3 లక్షలు, టంగుటూరు - తాళ్లపాలెం రూ. 20 లక్షలు, సింగరాయకొండ - శానంపూడి రూ. 12 లక్షలు, సింగరాయకొండ కనుమళ్ల రూ. 3 లక్షలు, నాగిరెడ్డిపాలెం - చెరుకూరు రూ. 25 లక్షలు, టంగుటూరు - పాకల రూ. 5 లక్షలు, సంగమేశ్వరం - ఓరుగంటివారిపాలెం రూ. 5 లక్షలు, రాజుపాలెం రోడ్డు - పశుకుదురు రూ. 4 లక్షలు, ఓవీ రోడ్డు - సుంకిరెడ్డిపాలెం రూ. 4.25 లక్షలు, సింగరాయకొండ - రామనాథపురం రూ. 10 లక్షలు, కొణిజేడు - పొందూరు రూ. 5 లక్షలు, మూగచింతల - రామాయపాలెం రూ. 10 లక్షలు, కామేపల్లి- ఎస్ఎస్ కంద్రిక రూ. 5 లక్షలు, చింతలపాలెం - పంగులూరిపాలెం రూ. 2 లక్షలు, అనకర్లపూడి - రేగులగడ్డపాలెం రూ. 5 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి అని మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు.

టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరిక



రెడ్డిపల్లిలో పార్టీలోకి ఆహ్వానిస్తున్న దద్దాల నారాయణయాదవ్

వెలిగండ్ల: మండలంలోని మొగళ్లూరు గ్రామ పంచాయతీ రెడ్డిపల్లి గ్రామానికి చెందిన 23 కుటుంబాలు శుక్రవారం రాత్రి టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరాయి. రెడ్డిపల్లికి చెందిన కత్తి ఎలిశమ్మ, ముద్దా దేవసహాయం, ముద్దా యేసు, మంచు చిన్నదావీదు, పొంకం వెంకటేశ్వర్లు, పి.కృష్ణ, మంచు ఇస్సాకు, తిరుపాలు, సాల్మన్, మంచు రత్తమ్మ, మరియమ్మ, ముద్దా సునీత, ముద్దా ఆదాము వైఎస్సార్‌సీపీ లో చేరారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ దద్దాల నారాయణయాదవ్ వారికి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీల సంఘ జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రామన తిరుపతిరెడ్డి, కనిగిరి జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, ఎంపీటీసీ దేవిరెడ్డి జనార్దన్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, ఎస్సీసెల్ నాయకులు కటికల వెంకటరత్నం, వైఎస్సార్‌సీపీ నాయకులు టి.దేవసహాయం, వై నాగూర్‌యాదవ్, చిలకల నారాయణరెడ్డి, ఉండేల చిన వెంకటరెడ్డి, ఆవుల నారాయణరెడ్డి, కె వెంకట్రామయ్య పాల్గొన్నారు.

పీసీపల్లిని వెలిగొండ ప్రాజెక్టు పరిధిలోకి చేర్చాలి

- కలెక్టర్‌ను కలసిన మండల ప్రజాప్రతినిధులు



కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న ప్రజాప్రతినిధులు

పీసీపల్లి: తాగునీటికి కొరతగా ఉన్న పీసీపల్లి మండలాన్ని వెలిగొండ ప్రాజెక్టు పరిధిలోకి చేర్చాలని మండల జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఓకేరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బొర్రారెడ్డి శనివారం కలెక్టర్ దినేష్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మండలంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, రామతీర్థం జలాశయం ద్వారా తాగు నీరందించాలని కోరారు. అదేవిధంగా సచివాలయాల్లో సిబ్బంది కొరత ఉండడంతో ప్రజలు నానా ఇబ్బందులకు గురౌతున్నారని, పాలేటిపల్లి రిజర్వాయర్‌కు కాలువలు నిర్మించి రైతులను ఆదుకోవాలన్నారు. మండలంలో కంది పంట సాగు చేసిన రైతులు బాగా నష్టపోయారని, సకాలంలో రైతులకు ఇన్సూరెన్స్ డబ్బులు అందజేసేలా చర్యలు తీకోవాలని కలెక్టర్‌కు అందించిన వినతిపత్రంలో కోరారు. నాడు- నేడు పథకంలో భాగంగా మండలంలోని జెడ్పీహెచ్ఎస్ స్కూళ్లలో ఉండే ఆటస్థలాలను అభివృద్ధి చేయాలని డీఈఓ సుభద్రకు వినతి పత్రం అందించారు. పీసీపల్లి మండలాన్ని కరువు ప్రాంతంగా గుర్తించి జాబ్ కార్డు ఉన్న వారికి పనులు కల్పించి, పనిదినాలు పెంచాలని డ్వామా, ఉపాధి హామీ పీడీ సేనారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఉన్నతాధికారులను కలసిన వారిలో మార్లెళ్ల సర్పంచ్ పరిమి వెంకట్రావ్ లు కూడా ఉన్నారు.

విద్యాహక్కు చట్టం మేరకు ఉచిత సీట్లు



ట్యాబ్‌ల వినియోగంపై విద్యార్థులతో చర్చిస్తున్న ఎంఈఓ కొండారెడ్డి

సీఎస్‌పురం(పామూరు): విద్యాహక్కు చట్టం మేరకు ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లో ఉచితంగా సీట్లు కేటాయిస్తున్నట్లు ఎంఈఓ రాజాల కొండారెడ్డి తెలిపారు. మండలంలోని పెద గోగులపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను శనివారం క్షేత్రస్థాయిలో ఆయన సందర్శించి విద్యార్థులతో అనంతరం తల్లిదండ్రులతో మాట్లాడారు. 1వ తరగతిలో చేరే విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల్లో కూడా 25శాతం సీట్లు ఉచితంగా ఇవ్వాల్సి ఉందన్నారు. డిజిటల్ విద్య, బైజూస్ ట్యాబులు, ఐఎఫ్‌పీ ప్యానళ్ల వినియోగాన్ని పెంచడం ద్వారా మెరుగైన విద్యను విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులకు ఆయన సూచించారు. పాఠశాల సముదాయ సమావేశాల్లో నేర్చుకున్న అంశాలను విద్యార్థులకు తెలియజెప్పాలన్నారు. విద్యార్థుల వర్క్‌బుక్స్‌ను నిరంతరం పరిశీలిస్తూ తప్పొప్పులను సరిచేయాలని ఉపాధ్యాయులకు ఎంఈఓ సూచించారు. మధ్యాహ్న భోజన పథకం అమలులో నాణ్యత పాటించాలని, నూరుశాతం విద్యార్థులు పాఠశాలలోనే భోజనం చేసేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించి విద్యార్థులతో కలిసి భోజనం తిన్నారు.

ఏంది స్వామి కొత్త పాట మొదలెట్టావా?



మాట్లాడుతున్న ఎంపీపీ వాకా వెంకటరెడ్డి

టంగుటూరు: మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ యర్రగొండపాలెం నుంచి వలస వచ్చాడు, అక్కడ ఏమి చేయలేదు అనిజజ ఇప్పటి దాకా మాట్లాడావు.. ఆ పాట అయిపోయింది, ఇపుడు దొంగ ఓట్లు చేర్పులు అని కొత్త పాట మొదలెట్టావా స్వామి.. అని వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి ధ్వజమెత్తారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే స్వామి దిగజారుడు మాటలని ఖండిస్తూ శనివారం మాట్లాడారు. దొంగ ఓట్లు చేర్చే అలవాటు, అవసరం మాకు కానీ మా పార్టీకి గానీ లేదన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు మాట్లాడుతూ కొండపి నియోజకవర్గానికి ఇన్‌చార్జిగా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ వచ్చాక ఎన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారో కనపడటం లేదా అన్నారు. బీసీ సెల్ సెక్రటరీ తన్నీరు వీరనారాయణ, కొండపి ఏఎంసీ డైరెక్టర్లు కొమ్ము సురేంద్ర, టంగుటూరు రామకృష్ణ, నాయకులు కసుకుర్తి నవీన్, నర్రా శ్రీనివాసులు, కసుకుర్తి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మద్దిపూడి: స్థానిక ఎమ్మెల్యే శ్రీ డోలాబాలవీరాంజనేయ స్వామి.. మంత్రి ఆదిమూలపు సురేష్‌పై నిరాధార ఆరోపణలను ఖండిస్తున్నామని ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు, మద్దిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మాట్లాడారు. యర్రగొండపాలెం నియోజకవర్గం నుంచి కొండపి నియోజకవర్గంలో ఓట్లు చేరుస్తున్నాని ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. మంత్రి సురేష్‌ను సమన్వయకర్తగా నియమించిన తర్వాత మద్దిపూడి నుంచి యానాది కాలనీ వరకు రూ. 8.5 కోట్లతో సుమారు 11 కిలోమీటర్లు తారు రోడ్డు నిర్మాణానికి ఈ నెల 4న శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. ఇనుకొల్లు పిచ్చిరెడ్డి, మాకినేని సుధారాణి వెంకట్రావు, బోద రమణారెడ్డి, మాచేపల్లి నాగయ్య, ఇనుకొల్లు సుబ్బారెడ్డి, సర్పంచ్ కె. భాస్కర్, ఎస్‌కే నాసర్‌వలి, యాళ్ల హనుమంతరావు, ఇనుకొల్లు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

9న జాతీయ లోక్ అదాలత్

కందుకూరు: వచ్చే నెల 9వ తేదీ జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించనున్నట్లు కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి ఎస్.విజయబాబుతెలిపారు. లోక్ అదాలత్‌లో అన్ని రకాల సివిల్, వివాహ సంబంధిత, రాజీ చేయదగిన అన్ని రకాల క్రిమినల్ కేసులు రాజీమార్గంలో పరిష్కరిస్తామన్నారు. కక్షిదారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

21న కనిగిరిలో దద్దాల పరిచయ కార్యక్రమం

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా నూతనంగా నియమితులైన డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పరిచయ కార్యక్రమం ఈనెల 21న బుధవారం స్థానిక పవిత్ర కల్యాణ మండపంలో ఉదయం 10 గంటలకు జరుగుతుందని పార్టీ కార్యాలయ ప్రతినిధి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒంగోలు రీజినల్ కో ఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, జిల్లా పార్టీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, పీడీసీసీబీ బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు ముఖ్య అతిథులుగా హాజరవుతారని వెల్లడించారు. నియోజకవర్గం పరిధిలోని ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మన్లు, ఏఎంసీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఆరు మండలాల సొసైటీ చైర్మన్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, జేసీఎస్ కన్వీనర్లు, పార్టీ వివిధ విభాగాల, కార్పొరేషన్ల చైర్మన్లు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

బాలినేనిని సన్మానించిన దద్దాల



బాలినేనిని సన్మానిస్తున్న దద్దాల

కనిగిరి రూరల్: మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ శనివారం ఒంగోలులో కలిశారు. ఈ సందర్భంగా బాలినేనికి పుష్పగుచ్ఛం అందచేసి సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీల సంఘ అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, జెడ్పీటీసీలు మడతల కస్తూరిరెడ్డి, మేకల శ్రీనివాసుల యాదవ్, పార్టీ నాయకులు కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, అంబటికొండారెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, గొబ్బిళ్ల శ్రీను, నాగార్జునరెడ్డి, ఒంగోలు డేవిడ్ తదితరులున్నారు.

జిల్లా ప్రధాన కార్యదర్శిగా పేర్రాజు



మంత్రి సురేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన రాయిపేర్రాజు

సింగరాయకొండ (మర్రిపూడి): వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మాజీ సర్పంచ్ రాయి పేర్రాజు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన శనివారం సింగరాయకొండలోని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ముళ్లమూడి సత్యన్నారాయణ, కలికవాయ పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ చామల వేణుగోపాలరెడ్డి, గౌరవరపు ప్రభాకరరెడ్డి, సత్యాల శివ పాల్గొన్నారు.

19, 20 తేదీల్లో పాఠశాల సముదాయ సమావేశాలు

సీఎస్‌పురం(పామూరు): పాఠశాల సముదాయ సమావేశాలను ఈనెల 19, 20 తేదీల్లో నిర్వహించనున్నట్లు విద్యాశాఖాధికారి రాజాల కొండారెడ్డి తెలిపారు. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు సగం మంది 19వ తేదీ, మిగిలిన వారు 20వ తేదీ మంగళవారం సముదాయ సమావేశాలకు హాజరుకావాల్సి ఉందన్నారు. ఉన్నత పాఠశాలల్లో పనిచేసే తెలుగు, గణితం, సైన్సు సబ్జెక్టుల ఉపాధ్యాయులకు సోమవారం, హిందీ, ఇంగ్లిష్, సోషల్ ఉపాధ్యాయులకు మంగళవారం సముదాయ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఎంఈఓ కొండారెడ్డి తెలిపారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత



సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేస్తున్న సర్పంచ్

పామూరు: మండలంలోని కోడిగుడ్లపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని పోతవరం గ్రామానికి చెందిన ఇండ్ల చెరువు తిరుపతయ్య అనారోగ్యంతో వైద్యశాలలో చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందాడు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.3.50 లక్షలు మంజూరయ్యాయి. శనివారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మృతుని భార్య ఇండ్లచెరువు దొరసానికి సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును సర్పంచ్ కొండబాబు నాయకులతో కలిసి అందజేశారు. ఆలూరి నారయ్య, ఇండ్లచెరువు వెంకటయ్య, పెద్ద శ్రీనివాసులు, గద్దం శేషాద్రి, పెనుబాకుల సాయి పాల్గొన్నారు.

బెల్ట్ దుకాణంపై పోలీసుల దాడి



పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లు

మద్దిపూడి: మండలంలోని అయ్యపురాజుపాలెంలో అక్రమంగా మద్యం అమ్ముతున్నట్లు సమాచారం తెలుసుకున్న పోలీసులు శనివారం తమ సిబ్బందితో ఆకస్మిక దాడి చేశారు. దుకాణంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న పుల్లగూర రమణమ్మను అదుపులోకి తీసుకుని బెల్ట్‌షాపులో నిల్వ ఉంచిన 21 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శివబసవరాజు తెలిపారు.

ఓటమి భయంతో మంత్రి సురేష్‌పై ఆరోపణలు



మాట్లాడుతున్న సామంతుల రవికుమార్ రెడ్డి

సింగరాయకొండ (మర్రిపూడి): ఓటమి భయంతో కొండపి ఎమ్మెల్యే శ్రీ డోలా బాలవీరాంజనేయస్వామి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌పై చేసిన అసత్య ఆరోపణలు, అనుచిత వ్యాఖ్యలను వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. సింగరాయకొండ మండల కేంద్రంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శనివారం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే స్వామి ఓటమి భయంతో నిన్నటిదాకా మంత్రి సురేష్ యర్రగొండపాలెం నుంచి వచ్చాడని విమర్శించారని, ఇప్పుడేమో మంత్రి సురేష్ దొంగ ఓట్లు చేరుస్తున్నారన్న అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. గతంలో నువ్వు మరుగుదొడ్ల బిల్లులలో కోట్లాది రూపాయలు స్వాహా చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. యనమల మాధవి, షేక్ పటేల్, షేక్ కరీం, పఠాన్ రియాజ్, షేక్ సలీం బాషా, షేక్ అబ్దుల్లా, షేక్ సలీం, గాదంశెట్టి విజయ్, సోమిశెట్టి సురేష్, పంతగాని నరసింహారావు, వినోద్, శ్రీరాములు, గాదంశెట్టి గుప్తా పాల్గొన్నారు.

దొంగే దొంగన్నట్లుగా ఉంది!



పొన్నలూరులో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

పొన్నలూరు: కొండపి నియోజకవర్గంలో ఆరు మండలాల్లో 15 వేల మంది పేద ప్రజల మరుగుదొడ్లు నిర్మించకుండా నిధులు మింగేసిన ఎమ్మెల్యే బాలవీరాంజనేయస్వామి మంత్రి సురేష్‌పై ఆరోపణలు చేయడం దొంగే దొంగన్నట్లుగా ఉందని జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావులు ఎద్దేవా చేశారు. శుక్రవారం మంత్రి సురేష్‌పై ఎమ్మెల్యే స్వామి చేసిన ఆరోపణలను ఖండిస్తూ పొన్నలూరులో వైఎస్సార్ సీపీ శ్రేణులు శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఎమ్మెల్యే బాలవీరాంజనేయస్వామి.. మంత్రి సురేష్ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించడం సిగ్గు చేటన్నారు. కులాల మధ్య వైరం పెట్టి కుల రాజకీయాలు చేసే ఎమ్మెల్యే స్వామి చేష్టాలను నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని, తప్పక తగు సమయంలో బుద్ధి చెబుతారన్నారు. సమన్వయకర్తగా నియమితులైన రెండు నెలల్లోనే మంత్రి సురేష్ కోట్ల రూపాయల నిధులు తెచ్చి అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. ఓటమి భయంతోనే నెల రోజులుగా మంత్రి సురేష్‌పై అనవసరమైన ఆరోపణలు, మాటలు సంధిస్తున్నారన్నారు. మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, పిల్లి తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ అనుమోలు శివయ్య, సర్పంచ్ చినమస్తాన్, మన్నెం రవణయ్య, దాసరి రవి, కట్టా కరుణాకర్, పల్లపోతు రమేష్, దద్దాళి మాల్యాద్రి, కడియాల రవణయ్య, ముత్తంగి మహేష్, దరిమడుగు కొండలరావు, కొలనేని మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

బీసీకి టికెట్ కేటాయించడంపై హర్షం



వైఎస్సార్ విగ్రహం వద్ద హర్షం వ్యక్తం చేస్తున్న నాయకులు

ఉలవపాడు: కందుకూరు టికెట్ బీసీలకు కేటాయించడంపై కరేడు బీసీ సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కరేడు బస్టాండ్ సెంటర్‌లోని రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కందుకూరు టికెట్ అరవిందయాదవ్‌కు కేటాయించడం జగనన్న సామాజిక న్యాయానికి నిదర్శనమని తెలిపారు. వైఎస్సార్ సీపీలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటూ అన్ని వర్గాలను కలుపుకుంటూ మహిళలకు ప్రాధాన్యం ఇవ్వడం మంచి పరిణామమన్నారు. అనంతరం వైఎస్సార్ విగ్రహం వద్ద బాణసంచా కాల్చి స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో కరేడు గ్రామ మాజీ ఉప సర్పంచి పోలుబోయిన భాస్కర్, రామకృష్ణ, చక్రపాణి, వాయల అంజయ్య, రామాల కృష్ణారెడ్డి, శివారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, వల్లభుని కృష్ణ, గంజి ప్రసాద్, సుదర్శి శ్రీహరి పాల్గొన్నారు.

ఎన్ఎఫ్ఐడబ్ల్యూ కమిటీ ఎన్నిక

కనిగిరి రూరల్: ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య పట్టణ కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా ఆర్ అంజమ్మ, కార్యవర్గ సభ్యులుగా పద్మ, ఫాతీమా, మాధవి, రాజ్యం, మస్తాన్‌బీ, ఖైమున్నీసాలతో పాటు మరికొంతమందిని సభ్యులుగా ఎన్నుకున్నారు. అనంతరం స్థానిక దరిశి చెంచయ్య భవన్‌లో అంజమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఐ కనిగిరి నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ యాసీన్ మాట్లాడుతూ మహిళలు చైతన్యవంతులై సమాజంలోని రుగ్మతలపై పోరాటాలు చేయలని పిలుపునిచ్చారు. నాయకులు జి.బాలిరెడ్డి, జీపీ రామారావు, ఖాశింపీరా, పవన్‌కళ్యాణ్, రాము తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలకు హాజరైన దద్దాల

పామూరు: మండలంలోని కంబాలదిన్నె గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు పిచ్చాల రమణారెడ్డి కుమార్తె వివాహానికి పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ శనివారం హాజరయ్యారు.